క్లుప్తంగా

శేషవాహనంపై ఊరేగింపు



మరికల్: ఎక్లాస్‌పూర్ స్టేజీ వద్ద వెలసిన లక్ష్మీ నర్సింహస్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం భక్తులు స్వామివారిని శేషవాహనంపై ఊరేగించారు. ఆ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వరకు తీసుకెళ్లారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పూజరులు నర్సిములు, శివరాంప్రసాద్, రాములుమ్మ, ఆశప్ప, రాంచందర్, మోహన్, భానుచందర్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



మరికల్: మండలంలోని పూసల్‌పహాడ్ గ్రామ శివారులోని కోయిల్‌సాగర్ వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. గురువారం కోయిల్‌సాగర్ వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకతో బయటకు వస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి పట్టుకొని మరికల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యాజమాని రఘుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు

హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలి



మద్దూరు: గ్రామాల్లోని ఆలయాల్లో పండుగల ప్పుడు హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని ధర్మజాగరణ తెలంగాణ ప్రాంత నిధి ప్రముఖ్ ఎడందొడ్డ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో మండలంలోని 16 గ్రామాలకు చెందిన హిందువులకు ధార్మిక కార్యక్రమాల నిర్వహణపై అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. హిందూ ధార్మిక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మానసిక ప్రశాంతతో పాటు, మన సంస్కృతి ఆచార వ్యవహారాలపై భావితరాలకు మార్గదర్శనం అవుతుందన్నారు. అనంతరం హనుమాన్ చాలీసాలను అందజేశారు. కార్యక్రమంలో ధర్మజాగరణ సమితి మండల ప్రముఖ్ కొండ అనంతయ్య, సహ ప్రముఖ్ జక్కంగారి రాఘువులు, రఘుపతిలతో పాటు మద్దూరు, పల్లెర్ల, దోరేపల్లి, లక్క్యయిపల్లి, రెనివట్ల, భూనీడ్, తదితర గ్రామాలకు చెందిన ధర్మజాగరణ సమితి సభ్యులు హాజరైయ్యారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మద్దూరు: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు 144 మందికి శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తహసీల్దార్ మహేష్‌గౌడ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ అధికారి (కడా) వెంకట్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా వీటిని అందిస్తామని తెలిపారు.

ఉద్యోగరిత్యా బదిలీలు సహజం

అమరచింత: ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ రిత్యా బదిలీలు సహజమని వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాల యంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ జ్యోతిపరుషియ ను ఆయన శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా నూతనంగా ఎంపీడీఓ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌కు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గతంలో ఎంపీడీఓగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ జ్యోతి పరుషియ సేవలను మండల ప్రజలు మరువరన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సమితి మండల అధ్యక్షుడు చుక్క ఆశిరెడ్డి, ఎంపీఓ నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

యాదవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు


- మూడు రోజులు కృష్ణానది తీరాన ఉత్సవాలు
- హాజరుకానున్న మంత్రాలయ పీఠాధిపతి సుబుధీంద్ర మహా స్వామి



ముడుమాల్‌లో యాదవేంద్ర స్వామి మూలవిరాట్



ముడుమాల్ నదిలో విశాలమైన, సుందరమైన ప్రదేశం



ముడుమాల్ గ్రామంలోని పురాతన రాజ మందిరం.

కృష్ణా: మండలంలోని ముడుమాల్ గ్రామంలో నది ఒడ్డున ఉన్న మంత్రాలయ రాఘవేంద్ర స్వాముల సమకాలికులైన గురు యాదవేంద్ర మహాస్వాముల ఆరాధానోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన వేద పండితులు ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి పారాయణం చేయనున్నారు. ముగింపు ఉత్సవాలకు మంత్రాలయ పీఠాధిపతి శ్రీ సుబుదీంద్ర తీర్థ మహా స్వామి హాజరై పూజలు నిర్వహిస్తారని స్థానిక పురోహితులు చక్రపాణి తెలిపారు.

ప్రసిద్ధి చెందిన మంత్రాలయ రాఘవేంద్ర మహా స్వామి, యాదవేంద్ర మహాస్వాముల వారు ఈ ముడుమాల్ నది ఒడ్డున ఉన్న వేద పాఠశాలలోనే విద్యను అభ్యసించారు. తరువాత గురు రాఘవేంద్ర స్వాములు ఇక్కడి నుంచి ధర్మ ప్రచారం చేస్తూ గ్రామ గ్రామాన ప్రజల్లో దైవభక్తిని పెంపొందించుటకు దేశ సంచారం ప్రారంభించారు. అలా వెళ్లిన స్వాములు తుంగభద్ర నది ఒడ్డున ప్రస్తుత మంత్రాలయంలో ఆయన మఠాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడున్న ఆయన సమకాలికుడు యాదవేంద్ర మహాస్వామి మాత్రం కేవలం పూజలకు, తపస్సుకే ప్రాధాన్యతను ఇచ్చి ఇక్కడే ఉండిపోయారు. ఇక్కడ ప్రతి సంవత్సరం యాదవేంద్ర స్వాములకు ఆయన మరణించిన ఫిబ్రవరి 22న ఆరాధనోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ ఉత్సవాలకు మంత్రాలయ పీఠాధిపతులు విధిగా హాజరై స్వామికి పూజలు నిర్వహించడం అనవాయితి.

ముడుమాల్ గ్రామం వేద పండితులతో పాటు రాజ్యాలు, సంస్థానాధీశులు ఉన్న ప్రాంతం. ముడుమాల్‌లో రాజుల సంస్థానాలు ఇప్పటికి అక్కడ ఉన్నాయి. ఈ ప్రాంత రాజులు ఈ ప్రాంతను పరిపాలించారు. కృష్ణ, మాగనూర్ మండలంలోని గ్రామాలతో పాటు కర్ణాటకలోని పలుగ్రామాలు కూడా ఈ రాజులు పరిపాలించినట్లు చారిత్రక ఆధారాల మూలంగా తెలుస్తున్నది. రాజులకు చెందిన లక్షలాది ఎకరాలు భూములను ఆచార్య వినోబ బావే స్వచ్ఛందంగా సేకరించి, పేదలకు భూములను పంపిణీ చేశారు.

పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

కృష్ణా, మాగనూర్ మండలంలోని మహోన్నతమైన, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆలయాలు, మఠాలు, ఆది మానవులు సంచరించిన స్థలం కల్గిన ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి.అందుకు ఇప్పుడున్న ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేయాలి. ఈ ప్రాంతం విశిష్టతను అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి కృషి చేయాలి. ప్రస్తుతం ఉన్న పురాతన ఆలయాలను రక్షించుకోవాల్సిన అవసరం అందరిపై ఉంది.

ముడుమాల్ నిలువు రాళ్లు దేశంలో మరెక్కడా కన్పించవు.

ముడుమాల్‌లో నది ఒడ్డున ఉన్న నిలువురాళ్లు దేశంలో మరెక్కడ కన్పించవు. ఈ నిలువురాళ్లు ఆదిమానవులు ఏర్పాటు చేసుకున్నవిగా పురావస్తు శాఖకు చెందిన ప్రొఫెసర్ పుల్లారావ్ పరిశోదన ద్వార ప్రపంచానికి తెలిసింది. ఆది మానవులు రుతువులు తెలుకునేందుకు ఏర్పాటు చేసుకున్నారని, సూర్య కిరాణాలు ఓ వరుస నుంచి మరో వరుసకు ప్రయాణించే సమయాన్ని వారు రుతువులుగా ఆదిమానవులు భావించేవారని ప్రొఫెసర్ పేర్కొన్నారు. ఇలాంటి మొగాలిత్ బరియల్స్ ఆఫ్రిక ఖండంలో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

అబాకస్ పోటీల్లో రెడియంట్ విద్యార్థులు



మక్తల్లో అబాకస్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మక్తల్: ఉమ్మడి పాలమూర్ జిల్లాలోని అబాకస్ పోటీల్లో రెడియంట్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి అభినందించారు. విశ్వం ఎడ్యుకేషన్ సంస్థ వారు ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా అబాకస్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. వివిధ రంగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందడంతో వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాల్‌రాజ్‌రెడ్డి, డైరెక్టర్ బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

మక్తల్: మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని దండు గ్రామంలో పార్వతి పరమేశ్వర స్వామి నూతన ఆలయం, గణపతి, శివలింగం, నందీశ్వర, శ్రీ ఆంజనేచస్వామి, సుబ్రహ్మణేశ్వర స్వామి, నాగదేవత, శ్రీతాయమ్మ, నాభిశిల విగ్రహాలకు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్, అమరేందర్‌రెడ్డి, ఈశ్వర్‌యాదవ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



దండు గ్రామంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



విద్యార్థులతో ఉపాధ్యాయులు

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. హెచ్‌ఎంగా నవ్యశ్రీ, కలెక్టర్‌గా కార్తీక్, డీఈఓగా శ్రీకాంత్, ఎంఈఓగా అనిత వ్యవహరించగా 32మంది టీచర్లుగా విధులు నిర్వహించారు. చక్కటి విద్యాబోధన చేసిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బీజీ కనకప్ప, శోభారాణి, విజయ్‌కుమార్, మధుసుధన్‌రావు, భానుప్రకాష్, నిర్మల, శిరీష, కృష్ణవేణి, మాణిక్యప్ప, కుర్మయ్య, విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

మౌలాన అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి



ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాలలో మౌలాన అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద అధ్యాపకుల నివాళి

గద్వాల అర్బన్: మొదటి విద్యాశాఖ మంత్రి మౌలాన అబుల్ కలాం ఆజాద్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు అబుల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా మాట్లాడారు. విద్యాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు చేసిన మహోన్నత వ్యక్తి అబుల్ కలం ఆజాద్ అని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు మంజులత, నర్సింహులు, నాగభూషణం, పవన్‌కుమార్, కళాశాల ఏఓ మక్బూల్ అహ్మద్ ఉన్నారు.

ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో

మౌలాన అబుల్ కలం వర్ధంతి సందర్భంగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ రోడ్డులోని అబుల్ కలం ఆజాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

మౌలాన అబుల్ కలం వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు గురువారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌మార్గ్ రోడ్డులోని అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమంలో మౌలాన అబుల్ కలాం ఆజాద్ చురుగా పాల్గొని పోరాటం చేశారన్నారు. విద్యపై ప్రత్యేక దృష్టి సారించి మంచి కార్యక్రమాలు చేసి ఘనకీర్తులు సాధించిన వ్యక్తులో మౌలాన అబుల్ కలాం ఆజాద్ కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో నాయకులు యూసుఫ్, ఇసాక్, డీటీడీసీ నర్సింహ్మా, నాగేందర్ యాదవ్, కౌసర్ బేగ్, జహంగీర్, హఫీజ్ ఉన్నారు.

పల్లె ప్రకృతి వనంలో మంటలు




మంటల దాటికి కాలిన మొక్కలు

మాగనూర్: మండలంలోని పర్మన్‌దొడ్డి గ్రామ పల్లెప్రకృతి వనం అగ్ని కీలల్లో చిక్కుకుని బూడిదైంది. ప్రమాదవశాత్తు అంటుకున్న మంటల్లో పల్లె ప్రకృతి వనం కాళిపోయింది. సుమారు 200 మొక్కలకు పైగా మొక్కలు కాళిపోయాయి. ఈ ప్రమాదానికి గ్రామస్తులు ప్రధాన కారణం పల్లె ప్రకృతి వనం మొత్తం పిచ్చి మొక్కలతో నిండి పరిశుభ్రత కరువైందని, పల్లె ప్రకృతివనం గేట్ విరిగిపోయి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు మరమ్మతు చేయలేదని పేర్కొన్నారు. దీంతో ఆకతాయిలు చేసిన పనికి ఈ మంటలు వ్యాపించాయని ఆరోపించారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రజల కోసం ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ఇప్పుడు మంటలో కాళిపోయింది. ప్రజాధనం వృథా అయింది.

3తులాల బంగారు గొలుసు చోరీ

నారాయణపేట రూరల్: జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి బంగారు గొలుసు చోరీకి గురైంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలోని చిన్న పిల్లల ఆస్పత్రి నుంచి శాతవాహన కాలనీకి వెళ్లే దారిలో గురువారం రాత్రి 8.30గంటల ప్రాంతంలో కవిత అనే మహిళ ఇంటికి వెళ్తుంది. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి అటుగా వచ్చి కత్తితో బెదిరించి ఆమె మెడలో ఉన్న మూడు తొలాల బంగారు గొలుసు చోరీ చేసినట్లు తెలిపారు. చీకటి ఉండటంతో వ్యక్తిని పూర్తిగా గుర్తించలేని మహిళ గట్టిగా అరవడంతో చుట్టు పక్కల వారు వచ్చి వాకబు చేశారు. అనంతరం దగ్గరలోని దుకాణాల సీసీ కెమెరాలను పరిశీలించినా ప్రయోజనం లేకుండా పోయింది. రాత్రి 10గంటల సమయంలో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చోరీ విషయంలో విచారణ చేపట్టినట్లు తెలిసింది.

రైతుల అభ్యున్నతికి పాటుపడదాం



నారాయణపేట రూరల్: రైతుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు కదలాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. మండలంలోని కోటకొండలో అభిరామి రైతు ఉత్పత్తి కేంద్రాన్ని జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న రైతుల సంక్షేమం కోసం కంపెనీ ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందిస్తుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతులకు షేర్ సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో శరత్‌చంద్ర, రాములు, వెంకటయ్య, సీతమ్మ, చెన్నమ్మ, సునీత, కాశీనాథ్, రాము, శ్రీనివాసులు, ప్రభంజన్‌రావు పాల్గొన్నారు.

వైభవంగా పార్శ్వనాథ్ విగ్రహ ప్రతిష్ఠాపన



జైన మందిరంలో పార్శ్వనాథ్ విగ్రహ ప్రతిష్ఠాపన



జైన మందిరంను సందర్శించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు.

కృష్ణా: మండలంలోని కున్సి గ్రామంలో గురువారం పార్శ్వనాథ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జైన మత గురువుల ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మఠాల అధిపతులు, జైన మత గురువులు హాజరై భక్తులకు తమ భక్తి సందేశాన్ని అందించారు. మాట్లాడుతూ కున్సి గ్రామానికి చెందిన జైన గురువు విజయరాజ్ తిలక్ సురూజీ ఇదే గ్రామంలో ఓ సామాన్య కుటుంబంలో జన్మించి ఈ రోజు జైనమతంలో ఎన్నో దేశాల భక్తులకు ఆయన ఆరాధ్యదైవంగా కొనసాగుతున్నాడని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆయనకు 103 ఏళ్ల ఉన్నప్పటికీ తన ధర్మాన్ని పాటిస్తూ భక్తులకు ఉపదేశాలు ఇస్తున్నాడని అన్నారు. ఈయన వెనుక బాలముని గురూజీ, గ్రామ నాయకులు అంజప్పగౌడ, శివప్ప సౌకార్, సోమశేఖర్‌గౌడ్, నల్లె నర్సప్ప, పిట్టల్ సిద్ధప్ప, శివరాజ్‌పాటిల్, విజప్పగౌడ, కీరప్పగౌడ పాల్గొన్నారు.

జైన మందిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

మండలంలోని కున్సీ గ్రామంలో గల జైన మందిరంలో గురువారం పార్శ్వనాథ్ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు వారికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జైన మందిరంను నిర్మించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. కున్సి గ్రామానికి చెందిన జైన గురువు విజయరాజ్ తిలక్ సురూజీ తన గ్రామంలో ఓ జైన మందిరం ఉండాలనే తపనతో ఆయన ఈ ఆలయాన్ని నిర్మించడం శుభ పరిణామమన్నారు. అనంతరం ఆ స్వామిజీ ఆశీర్వాదంతో పాటూ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

భారత్‌మాల బాధితులకు న్యాయం చేయండి



హైదరాబాద్‌లో ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతిపత్రం అందజేస్తున్న భారత్‌మాల బాధితులు

మక్తల్: నారాయణపేట జిల్లాలోని మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల్లో 56 కి.మీ. భారత్‌మాల నిర్మాణంలో భూ బాధితులకు బహిరంగ మార్కెట్ ధర చెల్లించి న్యాయం చేసేలా కృషి చేయాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు హైదరాబాద్‌లో బాధితులు వినతిపత్రం అందజేశారు. నారాయణపేట జిల్లా మరికల్, మక్తల్, మాగనూర్, టైరోడ్డు, వాసవినగర్ గుండా 56 కి.మీ. జాతీయ రహదారి పోతుందని అన్నారు. 19 గ్రామాల్లో రైతులు ప్లాట్లు యాజమానులుగా పేదల భూమిని సేకరించి కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించడంలో జాప్యం చేస్తుందన్నారు. బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాగం హేమంతరావు, బాలనర్సింహ, కొండన్న, రామలింగం, సతీస్, రాఘువేందర్, ప్రసాద్, అశోక్ పాల్గొన్నారు.

రైతుల డిమాండ్లు పరిష్కరించాలి



మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ రాష్ట్ర నాయకుడు ఎం కృష్ణ

ఊట్కూరు: కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ సరిహద్దుల్లో తమ హక్కుల కోసం పోరాడుతున్న రైతుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీపీఐఎంఎల్ రాష్ట్ర నాయకుడు ఎం కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బిజ్వార్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో జరుగుతున్న రైతు ఉద్యమంలో యువ రైతు శుభకరణ్ సింగ్‌ను కాల్చి చంపిన వారిని తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. మలిదశ రైతు ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ప్రవేశాన్ని అడ్డగించి నిర్బంధాన్ని చేపట్టిందని, టియర్ గ్యాస్, బుల్లెట్లను ఉపయోగించి రైతులపై కాల్పులు జరుపుతోందన్నారు. మోదీ ప్రభుత్వం మూడు నల్లచట్టాలను వెనక్కి తీసుకున్న తరువాత రైతులకు లిఖిత పూర్వకంగా హామీలు ఇచ్చిన ఏడాది గడుస్తున్నా రైతు డిమాండ్లను పరిష్కరించలేదని ఆరోపించారు. దీంతో రైతులు దేశవ్యాప్తంగా మరొక్క సారి మలిదశ ఉద్యమాన్ని చేపట్టారని ఆయన తెలిపారు. రైతు ఉద్యమాన్ని అణిచివేసే కుట్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం టియర్ గ్యాస్ ద్వారా రైతులపై అమానుషంగా ప్రవర్తిస్తోందన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు వెంకట్‌రెడ్డి, సలీం, చెన్నప్ప, మల్లేష్, మాజీ సర్పంచ్ సావిత్రమ్మ పాల్గొన్నారు.

మహిళల భద్రతలో షీటీమ్స్ పాత్ర కీలకం



మాట్లాడుతున్న ఏఎస్ఐ శ్రీదేవి

నారాయణపేట రూరల్: మహిళల భద్రత విషయంలో షీటీమ్ ఎంతో కీలకంగా పనిచేస్తుందని ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు. గురువారం పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో తమ రక్షణకు షీటీమ్స్ ఉంటాయనే విషయంపై అమ్మాయిలు అవగాహన కల్గి ఉండాలన్నారు. మహిళలు, బాలికలతో ఎవరైన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, 1930 మహిళా హెల్ప్ లైన్ నెంబర్, 87126 70398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలను అరికట్టడానికి సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని, అమ్మాయిలకు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు. అమ్మాయిలతో పాటు మగపిల్లల్లోను మార్పు రావాలని కోరారు. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్, పాఠశాల యాజమాన్యం , షీటీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



తూంపల్లిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు

ఆత్మకూర్: మండలంలోని తూంపల్లిలో శివపంచాయతన, ఆదిత్యాది నవగ్రహ, శిఖర, ధ్వజ గ్రామ నాభిశిల, బొడ్రాళ్ల ప్రతిష్ఠ మహోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం ఉదయం 7 గంటలకు శ్రీమహాగణపతి పూజతో కార్యక్రమాలు ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వాకిటి లలిత దంపతులు, రాష్ట్ర గీతకార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేషం నాగరాజుగౌడ్, లక్ష్మారెడ్డి, గడ్డంపల్లి హన్మంతు, చంద్రకాంత్‌గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ప్రతిష్ఠ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థ, అన్నదాన ప్రసాదం అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మహేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, మొగిలన్న, రాములు, మాధవ రెడ్డి, రవీందర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, అయ్యూబ్‌ఖాన్, రహ్మాతుల్లా, గడ్డంశ్రీను, అజ్మత్, సాయిరాఘవ, భక్తులు పాల్గొన్నారు.

పోలేపల్లి ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

కోస్గి: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం, పూర్వ కోస్గి మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మ ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి హాజరు కాగా.. ఆలయ ఈఓ రాజేందర్‌రెడ్డి నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ చైర్మన్‌గా జయరాములు, సభ్యులుగా నర్సిములు, ముని కుమార్, రాములు, వెంకటయ్య, యాదయ్య, లక్ష్మి, నర్సిములు ఎన్నికయ్యారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు